## నేడు అందోలులో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పర్యటన

**జోగిపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

నేడు అందోలు మండలంలో బిజెఇ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పర్యటించనున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు అనంతరావు కులకర్ణి తెలిపారు. బిజెపి తలపెట్టిన విజయ్ సంకల్పయాత్రలో భాగంగా ఈ నెల 27,28తేదీలలో ఆయన పర్యటన కొనసాగుతుందని తెలిపారు. ఈనెల 27న చింతకుంట వద్ద అందోలు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తారని, అక్కడినుంచి బస్సు యాత్ర పబ్లిక్ మీటింగ్ వరకు చేరుకుంటుందని తెలిపారు. ఈ నెల 28న జోగిపేటలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్‌హాలులో ఉదయం 9గంటలకు అల్పాహారం అనంతరం డాకూరు, తాలెల్మ, నాగులపల్లి, గొర్రెకల్ మీదుగా వట్‌పల్లి యాత్ర చేరుకుంటుందని, అక్కడ కార్నర్ మీటింగ్ అనంతరం జహీరాబాద్ నియోజకవర్గంలోని వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# దేశంలో మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వమే

**-రాహుల్‌గాంధీ విదేశాలకు వెళ్లడం ఖాయం**

**-దేశ అభివృద్ధి కోసం ఆలోచించే బిజెపికి ఓటు వేయాలి**

**-బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు : ఈటెల రాజేందర్**



విజయ సంకల్ప యాత్రలో మాట్లాడుతున్న ఈటెల రాజేందర్

**తొగుట ఫిబ్రవరి26 ప్రభాతవార్త :**

దేశంలో మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని..రాహుల్‌గాంధీ విదేశాలకు వెళ్లడం ఖాయమని మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా మండల పరిధిలోని చందాపూర్ నుంచి తొగుట పార్టీ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అవినీతి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు వేయొద్దన్నారు. దేశ అభివృద్ధి కోసం అలోచించి బిజెపికి వేటు వేయాలన్నారు. నాణేనికి బొమ్మ బోరుసులా కాంగ్రెస్, బిఅర్ఎస్ పార్టీలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలు చేసే సత్తా సిఎం రేవంత్‌రెడ్డికి లేదన్నారు. మరో రెండు నెలలు అయితే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. బిజెపిని బద్నం చేయడానికి కొందరు కుట్రలు చేస్తున్నారని ఇలాంటి పనులు చేస్తే ఉరుకోమన్నారు. బిఅర్ఎస్‌తో పొత్తు ఉండదని బిజెపి రాష్ట్ర, కేంద్ర నాయకత్వం క్లియర్‌గా చెప్పిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలేష్‌గౌడ్,బసవ లక్ష్మీనర్సయ్య, సంగమేశ్వర్,గంగాడి మోహన్‌రెడ్డి, విభీషణ్‌రెడ్డి,చిక్కుడు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో దొంగల హల్ చల్

**బెజ్జంకి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని దాచారం గ్రామంలో గల రైతు వేదికలో దొంగలు పడి కిటికీ అద్దాలు పగలగొట్టి హల్ చల్ చేశారు. అదివారం రాత్రి రైతు వేదిక వెనుక భాగంలో ఎఈఓ అధికారి కార్యాలయం ఉండగా అ రెండు గదుల అద్దాలు ధ్వంసం చేసి గదిలోని సీలింగ్ ఫ్యాన్లు, 22 వేల విలువగల సౌండ్ బాక్సును ఎత్తుకెళ్లారు. రైతు వేదిక పక్కనే ఇటీవల ఓ గుత్తేదారు అధ్వర్యంలో కెసిఅర్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టగా అ పని నిమిత్తం వచ్చిన బీహార్‌కు చెందిన కూలీలు నివసించేందుకు రైతు వేదికను వినియోగించుకుంటున్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో ఫిర్యాదులు



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు



ప్రజా వాణిలో ధరఖస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రజావాణి గొప్ప కార్యక్రమని..సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకొని పరిష్కరించుకొవడానికి ఒక చక్కని వేదిక అని జిల్లా రెవెన్యూ అధికారి నాగ రాజమ్మ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అమె ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఎంతో నమ్మకంతో ప్రజలు వస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా న్యాయం చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమ ంలో కలెక్టరేట్ ఎఒ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి కలెక్టరేట్‌లో...**

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లాలోని ఆయా ప్రాంతాల వారు అందించే ధరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో 70 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా వాణి ధరఖాస్తులకు పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. సోమవారం రెవిన్యూ శాఖకు సంబంధించి 20 ధరఖాస్తులు, ఇతర శాఖలకు సంభంధించి 50 ధరఖాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అధికారులు అంకిత బావంతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరష్కరించవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆకునూరు గ్రామానికి ఎప్పటిలాగే ఇసుకకు అనుమతివ్వాలి



ఆకునూరులో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్న దృశ్యం

**చేర్యాల,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

ఆకునూరు గ్రామానికి యధావిధిగా ఇసుక రవాణాను కొనసాగించాలని గ్రామ పెద్ద వాగు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్డుపై బైఠాయించి గంట సేపు రాస్తారోకో నిర్వహించారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి ఆనుకుని ఉన్న పెద్ద వాగు నుండి గ్రామ ప్రజలందరు పూర్వకాలం నుండి ఇసుకను తెచ్చుకుని దేవాలయాల, ఇండ్ల, ప్రభుత్వ కార్యాలయాలు ఇతర అవసరాల కోసం నాటి నుండి నేటి వరకు వినియోగించుకునేవారిమని తెలిపా రు. గత వారం రోజుల క్రితం కొంత మంది గ్రామస్థులు వారి అవసరాల కోసం ఇసుకను తెచ్చుకుంటున్న క్రమంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు ట్రాక్టర్‌ను పట్టుకుని కేసులు పెట్టడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్నా ఇండ్లతో పాటు దేవాలయాల కట్టడాలు కూడా నిలిచి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇసుక రవాణాకు అనుమతివ్వాలని గ్రామ పెద్దవాగు పరిరక్షణ సమితి సభ్యులు కోరారు. ఈ రాస్తారోకోలో బోయిని బాలయ్య, పుల్లని వేణు, అందె నానిబాబు, కడారి నరేష్, కన్నబోయిన శ్రీనివాస్, కోయినేని నర్సయ్య, ఎర్ర అశోక్, కడారి పరుశురాములు, శెట్టె బాలయ్య, కడారి బాలయ్య, చిగుళ్ళ పోచయ్య, కడారి రాజు, మాద పరుశరాములు, అమరగొండ నర్సింహులు, మల్లేశం, తోకల వెంకటేశ్, కోయినేని శ్రీనివాస్, ఎం.డి అక్బర్, తోట శ్రీనివాస్, సూర్ణ సాయిలు, మాధ ఐలయ్య, అమరగొండ అయ్యలం, సిరిగిరి రాజు, గోనెపల్లి మల్లేశం, సుంకరి బాబురాజు, తోట శ్రీనివాస్, తాటికొండ రాజయ్య, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు

**-గ్రామంలో పనిచేయని సీసీ కెమెరాలు**

**-వివరాలు సేకరించిన త్రీ టౌన్ పోలీసులు**



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

గుర్తు తెలియని దుండగులు గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటన సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బక్రిచెప్యాల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని అదివారం అర్థరాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. సోమవారం తెల్లవారుజామున గద్దెపై ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం పూర్తిగా పక్కకు ఒరిగి ఉండడాన్ని గమనించిన గ్రామస్తులు విగ్రహం వద్దకు పెద్ద యెత్తున్న చేరుకొని విషయాన్ని అరా తీశారు. విషయం తెలుసుకున్న తహాశీల్దార్ సలీం, గ్రామ ప్రత్యేక అధికారి రాజేశం, సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్టాండు బాలవికాస ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలును పరిశీలించారు. సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో ఇతర టెక్నాలజీ సాయంతో నిందితులను గుర్తించే ప్రయత్నం చేయనున్నారు. గతంలో కూడా ఒకసారి గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడానికి ప్రయత్నం చేశారని విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**బెల్టు షాపుల ఏర్పాటు**

**మద్యం తాగడం వలనే ఇటు వంటి సంఘటనలు : సీఐ విద్యాసాగర్**

విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయంలో గ్రామంలో గ్రామస్తులు అడిగి కొన్ని విషయాలను తెలుసుకున్నామని త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. విగ్రహ సమీపంలో బెల్టు షాపులు ఉండడంతో లేట్ నైట్ వరకు మద్యం సేవించి మద్యం మత్తులో ఇటువంటి సంఘటనలకు పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నామని తెలిపారు. ఏదేమైనా పూర్తిస్థాయిలో విచారణ జరిపి త్వరలోనే దుండగులను పట్టుకుంటామని అయన తెలిపారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చర్యలు

**-ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**

**-మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన మంత్రి**

**-మున్సిపాలిటీ అభివృద్ధికి కావాల్సిన రుసుము వసూలు చేయాల్సిన బాధ్యత పాలకవర్గందే**

**-ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నాం..అందరూ సహకరించాలి**

**-రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త**

హుస్నాబాద్ మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నా వాటిని కబ్జా చేసే వారు ఎంతటివారైనా ఉపేక్షించేంది లేదని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రోజున హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ నుండి మడత మీదుగా హుస్నాబాద్ వరకు రూ2.5కోట్లతో నిర్మించబోయే పంచాయతీరాజ్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన అనంతరం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పొద్దు తిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి క్యాంపు కార్యాలయం ఎదుట మహిళలతో కలసి గ్యాస్ సిలిండర్‌కు పూలమాల వేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక48గంటల్లోనే ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మొదటి రెండు హామీలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితి 10లక్షలకు పెంచామని,ఎనబై రోజులు పూర్తి కాక ముందే నేడు(మంగళవారం) చేవెళ్లలో 500లకే గ్యాస్ సిలిండర్,200ల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలతో కలసి మంత్రుల బృధంతో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి తీరుతామని,ప్రభుత్వం ఏర్పడి కనీసం మూడు నెలల కాకముందే కొంత మంది ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని,విమర్శలను ప్రభుత్వం పట్టించుకోదని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికి లేదన్నారు.

**ఏం వెలగబెట్టారని ప్రజాహిత యాత్ర...!?**

**-ఎంపి బండి సంజయ్ ప్రజలకు సమాదానం చెప్పాలి....**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఏం కరీంనగర్ పార్లమెంట్ పరిధి,హుస్నాబాద్ నియోజకవర్గానికి వెలగబెట్టారని ప్రజాహిత యాత్ర చేస్తున్నారో ప్రజలకు సమాదానం చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.5ఏండ్లు ఎంపిగా ఉండి ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా రామాలయంతో పాటు దేవుని అక్షింతలు,మతం పేరుతో అల్లర్లు సృష్టిస్తూ ఓట్లు అడగడం తప్ప వేరే ఆలోచన లేనట్లుందన్నారు.పార్లమెంట్ పరిధితో పాటు తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బిజెపి యాత్ర చేస్తుందని విమర్శించారు.

**-ప్రభుత్వ ఆసుపత్రిని 200పడకలుగా అప్‌గ్రేడ్ చేస్తాం...**

హుస్నాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌తో పాటు ఆసుపత్రిని 200ల పడకలుగా అప్‌గ్రేడ్ చేసి సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు.ఆసుపత్రిలో వసతులు,కావాల్సిన అవసరాలను గురించి సూపరిండెంట్ రమేష్‌రెడ్డితో పాటు వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**-మున్సిపాలిటీ అభివృద్ధికి కావాల్సిన రుసుము వసూలు చేయాల్సిన బాద్యత పాలకవర్గందే : మంత్రి పొన్నం**

హుస్నాబాద్ మున్సిపాలిటి అభివృద్ధికి కావాల్సిన రుసుమె వసూలు చేసుకోవాల్సిన బాద్యత పాలకవర్గం,మున్సిపల్ అధికారులపై ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 2024-2025 సంవత్సర బడ్జెట్ సమావేశాలకు ఆయన జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలసి హాజరయ్యారు.ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అధ్యక్షత వహించారు.పాలకవర్గంలో సభ్యులుగా ప్రజా ప్రాతినిత్యం వహిస్తున్నప్పుడు ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని గుర్తు చేశారు.హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి ప్రతీ ఒక్కరు వారి పాత్రను పోశించాలని,పన్నులు వసూల్లు కాకుండే పాలకవర్గం అసర్ధత అవుతుందన్నారు.పన్నుల విషయంలో పాలకవర్గం పెత్తనమే ఉంటుందని మంత్రి వచ్చిన తర్వాతే వసూల్లు చేస్తున్నారని ప్రభుత్వం మీద నిందలు రాకుండా వ్యవహరించాలన్నారు.అందరి అభిప్రాయం మేరకు హుస్నాబాద్ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా పని చేద్దామని,ప్రతి ఒక్కరు పట్టణ అభివృద్ధికి కావాల్సిన సౌకర్యాల గురించి తమ అభిప్రాయాలు వ్యక్తం చేయవచ్చన్నారు.హుస్నాబాద్ మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేయించారు.



మున్సిపల్ బడ్జెట్ అంచనా సమావేశంలో మాట్లాడుదున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**-అధికారుల పని తీరు బాగులేకుంటే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది...**

పట్టణ అభివృద్ధి,విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని మంత్రి పొన్నం హెచ్చరించారు. అభివృద్ధి కోసం ఎవరు చేయాలన్సిన పనులు వారు చేసుకుంటూ ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం నుండి రావాల్సినవి ఏం ఉన్నా తమకు తెలియజేయాలని,వాటిని తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. మూడు రోజల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్సిపల్ అధికారులతో రివ్యూ జరిపారని గుర్తు చేశారు.రోజు రోజుకి హుస్నాబాద్ పట్టణం పెరుగుతుందని పని చేసేందుకు అదనపు సిబ్బంది అవసరం పడే అవకాశం ఉందన్నారు.కాని హుస్నాబాద్ పరిస్థితి పైన పటారం లోన లొటారంలా ఉందని కనీసం ఉన్న సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండడం అసమర్థతను తెలియజేస్తుందన్నారు.ఇదివరకే ఆర్‌అండ్‌బి అధికారులతో సమీక్ష నిర్వహించానని పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో బ్యూటీషియన్ చేయాలని పోతారం నుండి వచ్చే నీరు హుస్నాబాద్‌లో ఆగకుండా ఆర్ అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించామన్నారు.ఇంటర్నల్‌రోడ్లకు సైతం డబ్బులు మంజూరు చేస్తున్నామని,పందిల్ల నుండి ఎల్లమ్మ చెరువు వరకు నిధులు మంజూరు చేశామని,ఇక నిర్మానంలో ఉన్న మున్సిపల్ భవనాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.అంతకు ముందు మున్సిపలిటీలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని సూచిస్తూ ప్రజలకు చెత్తబుట్టలను పంపిణీ చేశారు.



క్యాంపు కార్యాలయం ఎదుట మహిళలతో కలసి గ్యాస్ సిలిండర్‌కు పూలమాల వేస్తున్న మంత్రి

**ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నాం..అందరూ సహకరించాలి...**

ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఇందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం పనులు చేస్తున్నామని కొంత మంది కావాలనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని మాట్లాడినా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజాస్వామ్య బద్దంగా అధికారంలోకి వచ్చి ప్రజల సమస్యలు పరిష్కరిస్తుందన్నారు.

**-భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి...**

**-శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సమీక్ష...**

శివరాత్రి పర్వదినం సందర్భంగా పొట్లపల్లి శివాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.పొట్లపల్లి లోని స్వయంభూ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయనికి వచ్చిన మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ ఆలయంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన సహకారం అందిస్తామని భక్తులు కూడా దేవాల య అభివృద్ధికి సహకరించాలన్నారు.శివరాత్రి పూర్తికాగానే గుడి అభివృద్ధి పనులు ప్రారంభించుకుందామన్నారు.తాను పార్లమెంట్ సభ్యునిగా ఉన్న పుడే శివరాత్రి ఉత్సవాలు జరపాలని ఆర్‌డివో స్థాయిలో సమీక్ష నిర్వహిం చిన విషయాన్ని గుర్తు చేశారు.పరివేద నుండి నవాబుపేట రోడ్డుతో పాటు హుస్నాబాద్‌కు డబుల్ రోడ్డు సంబందించి ఈజిఎస్ ప్రతిపాదనలు జరిగా యని,గుడి నుండి హుస్నాబాద్‌కు వచ్చే భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామన్నారు.గతంలో జరిగిన జాతరల కంటే ఈసారి అంతకన్నా గొప్పగా జలపాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఇక్కడి శాసనస భ్యునిగా ఆ భాద్యత తీసుకుంటానన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,తహాశీల్దార్ రవిందర్‌రెడ్డి,సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,ఎంపిపి లకావత్ మానససుభాష్,టిపిసిసి సభ్యులు కేడం లింగ మూర్తి,డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్,మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జు న్,మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, దేవాలయ ఈవో కిషన్‌రావు,కాంగ్రెస్ నాయకులు బంక చందు,వెన్న రాజు, బురుగు కిష్టస్వామి,అక్కు శ్రీనివాస్,పున్న సది,మైదంశెట్టి వీరన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల్లేక విద్యార్థులకు అవస్థలు

**నంగునూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకుఉ బస్సులు లేక అవస్థలు పడుతున్నారు. ఈనెల 18 నుంచి నంగునూర్ మండలానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో కొందరు విద్యార్థులు నడిచి వెళుతూ అవస్థలు పడుతున్నారు. మరి కొంత మంది ప్రైవేటు వాహనాల్లో కళాశాలలకు, పాఠశాలలకు వెళ్తున్నారు. మేడారం జాతర పేరిట నంగునూర్ మండలానికి బస్సు సర్వీసులు రద్దు చేశారు. జాతర పూర్తియైన బస్సులు పున:రుద్దరణ చేయకపోవడంతో వారం రోజుల నుంచి ఇంటికే పరిమితం అవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బస్ పాస్‌లు ఉన్నప్పటికీ బస్‌లు లేకపోవడంతో ప్రైవేటు వాహనాల్లో డబ్బులు చెల్లించి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన ఆర్టీసి అధికారులు ధనార్జన ధ్యేయంగా ఇటు నడిచే బస్సులను వేరే రూట్లో పంపుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. పది, ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఊదర కొడుతున్న ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం వారం రోజుల నుంచి మండలానికి బస్సు సౌకర్యం కల్పించాలని మాట్లాడడం లేదన్నారు. పరీక్షలు దగ్గర పడుతుండడంతో ప్రత్యేక తరగతులకు కూడా హాజరు కావడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. ప్రయాణీకులకు, విద్యారులకు మెరుగైన సేవలు కల్పిస్తున్నామనే హామీ కళగానే మిగులుతోంది. ఈ విషయంపై ఆర్టీసి సీఐ వివరణ కోరగా జాతరకు వెళ్లే బస్సులు పూర్తిగా రాలేదని తెలిపారు. ఒక రోజు రెస్ట్ ఇచ్చామని రాగానే పున:రుద్దరణ చేస్తామని తెలిపారు.



బస్సులు లేక ఇంటికి వెళ్తున్న విద్యార్థులు

## ఉద్యాన పంటలపై మొగ్గు చూపాలి

**-ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి సౌమ్య**

**మర్కుక్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**

రైతులు ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమ, కూరగాయ పంటల సాగుపై మొగ్గు చూపాలని ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి సౌమ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న కూరగాయల పంటలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ మండలంలో 347 ఎకరాల్లో కూరగాయలు సాగు చేస్తుండగా 118 ఎకరాల్లో మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆధునిక, సాంకేతిక పద్ధతులను అనుసరించి కూరగాయలు పండించినట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చని, కూరగాయల పంటలలో 70 శాతం కలుపు సమస్య మాల్చింగ్ విధానం అనుసరించి తగ్గించుకోవచ్చని అన్నారు. దీంతో తక్కువ ఖర్చుతో ఎక్కుల లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు.



మర్కుక్‌లో కూరగాయల సాగును పరిశీలిస్తున్న ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి సౌమ్య



మోండా డివిజన్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## విజయ్ సంకల్ప యాత్రకు స్వాగతం పలికిన మహిళలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కేంద్రంలో మరోసారి మోడీ ప్రధాని కావాలనే లక్ష్యంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి, ఓబీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌ల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న విజయ్ సంకల్ప యాత్ర సనత్‌నగర్ నియోజకవర్గం మోండా డివిజన్ మీదుగా యాత్ర కొనసాగింది. డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక యాత్రకు ఘన స్వాగతం పలికారు. దాదాపు వందమందికి పైగా మహిళలు పాల్గొని కిషన్‌రెడ్డికి హారతులు పట్టారు. వందమంది మహిళలు ఈ సందర్భంగా బీజేపీలో చేరారు.

## రాఠి మృతికి కారకులను అరెస్టు చేయాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీకి చెందిన హర్యానా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నఫే సింగ్ రాఠిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేయడాన్ని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు తీవ్రంగా ఖండించారు. కారులో ప్రయాణిస్తున్న రాఠితోపాటు మరో ఇద్దరును దుండగులు మాటు వేసి తుపాకితో కాల్చిచంపడం అటవీక పాలనను గుర్తు చేస్తున్నదని ఆరోపించారు. తక్షణమే దుండగులను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. రాఠి, మరో ఇద్దరు మృతికి రాజేశ్వర్‌రావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## దయార్గూడ శ్రీశ్రీశ్రీ అమ్మ దేవాలయం పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణారావు శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్‌పల్లి డివిజన్ దయారగూడలో గల శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ దేవాలయం పునర్నిర్మాణ పనులకు సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తారమ్మ దేవాలయం పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. త్వరలో ఆలయాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## కాచిగూడ చౌరస్తాలో వీరసావర్కర్ వర్ధంతి



వీరసావర్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కాచిగూడ చౌరస్తాలో ప్రముఖ జాతీయ నేత వీరసావర్కర్ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఆయన విగ్రహం వద్ద ఘనంగా జరిగింది. ఆయన విగ్రహానికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, కార్పోరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు, ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సమాజానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణకుమార్, శ్యామ్‌రాజ్, సుభాష్‌పటేల్, క్షీరసాగర్, అశోక్ కులకర్ణి, ఎం.నర్సింగ్‌రావు, రమేష్ మంజునాథ్, మల్లికార్జున్, బల్‌వీర్, వినోద్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు, కుంటలను కబ్జానుంచి కాపాడండి: బద్దం కొండల్‌రెడ్డి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26ప్రభాతవార్త : శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని కబ్జాలకు గురవుతున్న చెరువులు, కుంటలను పరిరక్షించాలని, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో వెలిసిన అక్రమనిర్మాణాలను కూల్చివేయాలని మదర్ సేవా సమితి అధ్యక్షులు బద్దం కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కమిషనర్,మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. అదే విధంగా చెరువు కట్టలపై నడకదారి(వాకింగ్‌ట్రాక్)లను ఏర్పాటు చేయాలని విన్నవించారు. గత పదేళ్లుగా చెరువు కుంటలను కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేసిన వారిని,లంచాలకు మరిగి కబ్జాలకు సహకరించిన ఇరిగేషన్,రెవెన్యూ,టౌన్‌ప్లానింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మదర్‌సేవాసమితి అధ్యక్షులు కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు.



బండ్లగూడ కార్పోరేషన్‌లోని ఒకటో వార్డులో కరెంటు సమస్యను పరిష్కరించాలని కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్

## పోతన జీవితానికి అద్దంపట్టిన భక్తపోతన నాటకం

కె.వి.రమణాచారి

రవీంద్రభారతి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : సుప్రసిద్ధ తెలుగుకవి పోతన జీవితానికి అద్దంపడుతూ పోతన వ్యక్తిత్వంలో భాగమైన భక్తి, వినయం, పాండిత్యం అన్నింటినీ రంగరించి ఆధ్యాత్మిక భక్తిభావనను రేకెత్తిస్తూ ప్రదర్శింపబడిన నాటకం భక్తపోతన అని విశ్రాంత ఐఎఎస్ అధికారి, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అన్నారు. రంగస్థలాన్ని, నాటకరంగాన్ని, కళాకారులను ప్రోత్సహించడమే ధ్యేయంగా ప్రతీనెలా నాటకం-ప్రేక్షకుడికి వినోదం-నటుడికి ఆనందం-అదే మాబాట, మామాట నినాదంతో ప్రతీనెలా నాటక ప్రదర్శనలను నిర్వహిస్తున్న రసరంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 28 రాత్రి 6.30గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో భక్తపోతన నాటకం ప్రదర్శింపబడుతుందని ఆయన మీడియాకు తెలిపారు. సిఎస్‌ఆర్ ఆంజనేయులు రచన, డా. చింతలపాటి శూలపాణి దర్శకత్వంలో, శ్రీ చింతలపాటి సోమరాజు సాంస్కృతిక సేవాసంస్థ, వనస్థలిపురం హైదరాబాద్ వారి సమర్పణలో రూపొందిన భక్తపోతన నాటకం ప్రధాన పాత్రల్లో పోతనగా శూలపాణి, శ్రీరాముడుగా వెంకట్, సరస్వతిగా రాజ్యలక్ష్మి, శ్రీనాథుడుగా ప్రసాదరాయశర్మ తదితరులు నటించనున్నారు.

## జిమ్‌లతో ఆరోగ్యం పదిలం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: జిమ్‌లతో ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చునని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం ముషీరాబాద్‌లోని మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సుమారు పది లక్షల రూపాయల విలువైన వ్యాయామ పరికరాలతో ఎస్‌ఆర్‌డి స్వచ్ఛంధ సంస్థ డి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిమ్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి కాలంలో వ్యాపార, ఉద్యోగాలలో యువత తీవ్ర వత్తిడికి లోనయి, అనారోగ్య పాలవుతున్నారని గుర్తు చేవారు. ఇటువంటి జిమ్‌లను సద్వినియోగం చేసుకుని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసి, ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత ముఠా జైసింహ, ముషీరాబాద్ డివిజన్ కార్పోరేటర్ ఎం.సుప్రియ, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి, బీఆర్ఎస్ నేతలు ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మకు మారు బోనం



అమ్మవారికి మారుబోనం సమర్పిస్తున్న భక్తులు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : జియగూడ డివిజన్ ఇమాంపురలో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మ వారికి స్థానిక భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మారు బోనం సమర్పించారు. ఇమాంపుర పరిసర ప్రాంతాల నుంచి మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేయడంతో ఇమాంపుర ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో అమ్మవారికి, బొడ్రాయికి ప్రత్యేక బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు డి.సంతోష్ కుమార్, వినయ్ కుమార్, జశ్వంత్ కుమార్, మహేష్ బాబు, బాలకిషన్, నర్సింగ్‌రావు, గౌతమ్, ఏశ్వంత్ కుమార్, శ్రావణ్ కుమార్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధ అవసరం



అవగాహన సదస్సుకు హాజరైన వృద్ధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: మధుమేహం, వయోభారంతో శరీరంలో వచ్చే మార్పులు, వినికిడి లోపం, చూపు మందగించడం వంటి సమస్యలు వృద్ధుల జీవనయానాన్ని సంక్లిష్టం చేస్తాయని ఇలాంటి సమయంలో వారికి కుటుంబసభ్యుల చేయూతతోపాటు వైద్యసస్యలను గుర్తించి చికిత్స అందించే జెరొంటాలజిస్ట్ (వృద్ధుల వైద్యనిపుణుల) అవసరం ఎంతో ఉందని ప్రముఖ జెరియాట్రిక్ డాక్టర్ వసంత్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఈమేరకు బంజారాహిల్స్‌లోని ఉచ్చ్వాస్ ట్రాన్సిషన్ కేర్ సెంటర్‌లో ఎల్డర్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వయోవృద్ధుల ఆలనాపాలన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కుటుంబ సభ్యులు వృద్ధుల అవసరాలను కనిపెట్టుకుంటూ వారి ఆరోగ్యసమస్యలకు మందులు అందించడం, అలనాపాలన చూసుకోవడం అత్యవసరమన్నారు. ఈనేపథ్యంలో వృద్ధులు, ముఖ్యంగా ఒంటరి వృద్ధుల సంరక్షణలో ఎల్డర్ ఎయిడ్ లాంటి సంస్థల అవసరం ఎంతో ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉచ్చ్వాస్ ప్రతినిధులు సతీష్, పవన్, ఎల్డర్ ఎయిడ్ ప్రతినిధులు మందిరా జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంఘ సేవకులు వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : సామాజిక కార్యకర్త, సంఘ సేవకులు, ఎంవీఆర్ గ్రూపు చైర్మన్ మూల వెంకటేష్‌గౌడ్ జన్మదినం సందర్భంగా సోమవారం అభిమానులు, శ్రేయోభిలాషులు గచ్చిబౌలిలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాజకీయ నాయకులు, సంఘ సేవకులు ఇతర రంగాల ప్రముఖులు వెంకటేష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ వెంకటేష్‌గౌడ్ చేసిన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.

## పాత్రికేయులు సామాజిక సేవాభావంతో వృత్తిని నిర్వహిస్తున్నారు

తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

రవీంద్రభారతి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : పాత్రికేయులు ఎన్ని కష్టనష్టాలకోర్చి సమస్యలతో సతమతమవుతున్నా వృత్తిపరంగా ప్రజాసమస్యలు, ఇబ్బందులు ఇతరత్రా అంశాలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారదిశగా పనిచేయడంతోపాటు ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు వద్దకు చేర్చడం, అవగాహన కల్పించడానికి సామాజిక సేవాభాగంతో వృత్తిని నిర్వహిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రశంసించారు. పాత్రికేయులు క్షేత్రస్థాయి నుంచి వృత్తిపరంగా ప్రజల సమస్యలను కథనాలు వ్రాస్తూ ప్రభుత్వాలకు తెలిపేందుకు వారధిగా ఉండాలని, సేవా దృక్పథంతో పనిచేయాలని కోరారు.

## ప్రతిభకు పట్టాభిషేకం మంచి సంప్రదాయం

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్



పురస్కారాల స్వీకర్తలతో కొలకలూరి ఇనాక్, గౌరీశంకర్, కె.శ్రీనివాస్, శ్రీవాణి

రవీంద్రభారతి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : వంగూరి చిట్టెన్‌రాజు ఉత్తమ మానవుడు, అంతర్జాతీయ నిస్వార్థ విశ్వాస భోజుడని, సాహిత్యం ప్రోత్సాహానికి అశేషంగా ఖర్చుపెట్టడం అసాధారణమని ఇలాంటి వారి ప్రతిభకు పట్టాభిషేకం చేయడం మంచి సంప్రదాయమని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. హాస్యం ఆయన స్వభావం, సాహిత్యరచనలు ఆయనకొక వ్యసనం, జీవిత చిత్రీకరణ చాలా గొప్పవిషయం, తెలుగుభాష మీద ప్రేమా మమకారం ఎల్లలులేనివి, ఎంతోమంది కవులను తయారు చేయడం, సాహిత్య సృష్టి అనితరసాధ్యమని, తెలుగు కథని విశ్వవ్యాప్తం చేశారని కొనియాడుతూ ఆయన గిడుగు రామమూర్తి ఉత్తమభాషాసేవా పురస్కారమివ్వడం ఎంతో సముచితంగా ఉందన్నారు. సంగీతంలో సుకుమారుడు కలగా కృష్ణమోహన్ అని ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, నవసాహితీ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ విశిష్ట అతిథులు కె.శ్రీనివాస్, అనంతనాయుడు, సూర్యప్రకాష్, శ్రీనివాస వాసుదేవ్, శ్రీవాణి, కళ్యాణి, పి.సుజాత తదితరులతో కలిసి గిడుగు రామమూర్తి ఉత్తమ భాషాసేవా పురస్కారం వంగూరి చిట్టెన్‌రాజుకు, బాలాంత్రపు రజనీకాంతారావు పురస్కారం కలగా కృష్ణమోహన్‌కు, గిడుగు రాజేశ్వరరావు ఉత్తమ కథాపురస్కారం అరుణ తోలేటికు అందజేసి వారి ప్రతిభకు పట్టాభిషేకం కావించి శుభాభినందనలు తెలిపారు.

## ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

సిఎం రేవంత్‌రెడ్డికి వి.హనుమంతరావు విజ్ఞప్తి



విన్నర్స్ టీమ్‌కు లక్ష రూపాయల చెక్కు, షీల్డ్‌ను బహుకరిస్తున్న వి.హనుమంతరావు, ఎస్.రాములునాయక్, చిన్న శ్రీశైలంయాదవ్ తదితరులు

సైఫాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, బడ్జెట్‌లో అత్యధికంగా నిధులు కేటాయించాలని ఎఐసిసి సీనియర్ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖలకు ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయిస్తున్నదని, కాని క్రీడలకు మాత్రం తక్కువగా నిధులు కేటాయించడం విచారకరమన్నారు. శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని టి-పిసిసి నేత, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్ నేతృత్వంలో ఎల్‌బి స్టేడియంలో జరిగిన సేవాలాల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాకు 15 ఎకరాల భూమిని కేటాయించి క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు మంచి గుర్తింపు రావాలని ఆయన కోరారు. ప్రజలతో సంబంధం ఉన్నవారే నాయకులు అవుతారని, అహంకారానికి పోతే ప్రజలు ఓడిస్తారని కెసిఆర్‌ని ఉద్దేశించి ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఎస్.రాములు నాయక్ మాట్లాడుతూ లంబాడీ గిరిజనులు కూడా క్రీడారంగంలో రాణించాలనే ఉద్దేశ్యంతోనే సేవాలాల్ మహారాజ్ పేరిట క్రికెట్ పోటీలను నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహింపట్నం విన్నర్స్ టిమ్‌కు లక్ష రూపాయల చెక్కు, షీల్డ్, శంషాబాద్ రన్నర్స్ టీమ్‌కు 50 వేల రూపాయల చెక్కు, షీల్డ్‌ను వారు బహుకరించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీశైలంయాదవ్, ఎస్.శ్రీకాంత్‌గౌడ్, రాజేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల పేరుతో ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు ఇవ్వకుంటే కాలేజీలను ముట్టడిస్తాం

బిజెవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : ఫీజుల పేరుతో ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు ఇవ్వకుంటే కాలేజీలను ముట్టడిస్తామని బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార యాదవ్ హెచ్చరించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కార్పోరేట్ కళాశాలలు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ఫీజులు కట్టలేదని హాల్ టికెట్లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి హాల్ టికెట్ పేరు మీద పరీక్షలు రాయకుండా నష్టపోకూడదని అన్నారు. హాల్ టికెట్ ఇవ్వకపోతే కళాశాలలను ముట్టడికి వెనకాడబోమని విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.

## జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో టీఆర్ఎస్ టికెట్ ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తికి 3 యేండ్లు జైలు శిక్ష

కంటోన్మెంట్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో టీఆర్ఎస్ టికెట్ ఇప్పిస్తానని ఓ వ్యక్తి నుంచి 10 లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని మోసం చేసిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అనుచరుడు బానుక జ్యోతి స్వరూప్ వ్యక్తికి 3 సంవత్సరాల జైలుశిక్ష 10 వేల రూపాయల పెనాల్టీ వేసినట్లు సికింద్రాబాద్ 11వ ఏసిఎం.ఎం. జడ్జ్ కె.కిరణ్ కుమార్ తీర్పునిచ్చారు. బోయిన్‌పల్లిలోని రాయల్ ఎన్‌క్లేవ్ వైష్ణవి అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న బానుక జ్యోతి స్వరూప్ అనే వ్యక్తి బిఆర్ఎస్ నాయకుడినని, మంత్రి మలారెడ్డి పీఏను అని మాయమాటలు చెప్పి ఉప్పల్ ఫిర్జాదిగూడకు చెందిన ఎన్.నాగకనకదుర్గకు జిహెచ్‌ఎంసి ఫిర్జాదిగూడ డివిజన్ నుంచి టీఆర్ఎస్ పార్టీ నుంచి టీఆర్ఎస్ టికెట్ ఇప్పిస్తానని 10 లక్షల రూపాయలు తీసుకున్నాడు. ఆ ఎన్నికల్లో బాధితురాలికి టికెట్ ఇప్పించకుండా డబ్బులు తీరిగి ఇవ్వకపోవడంతో 2020 జూన్ 23వ తేదీన బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితునిపై కేసు నమోదు చేయగా సోమవారం బానుక స్వరూప్‌కు 3 యేండ్లు జైలుశిక్ష, 10 వేలజరిమాన విధిస్తున్నట్లు కోర్టు తీర్పుఇచ్చింది.

## రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రమాదం

పలువురికి తీవ్ర గాయాలు

కొండపాక, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి సోమవారం రాత్రి కరీంనగర్ నుంచి హైదారాబాద్ వెళ్తున్న కారు అదుపు తప్పి డివైడర్ మీదుగా పాల్టీలు కొడుతూ కరీంనగర్ వైపు వెళ్తున్న కారును ఢీ కొట్టిన సంఘటనలో పలువురు తీవ్ర గాయాలకు గురియ్యారు. హైదారాబా నుంచి కరీంనగర్ వెళ్తున్న కరీంనగర్ డైరీ అడ్వైజర్ హన్మంతరెడ్డి(48) తలకు తీవ్ర గాయాలు కాగా శోభన్(44), డ్రైవర్ ప్రశాంత్(34)కు స్వల్ప గాయాలు కాగా మరో కారులో కరీంనగర్ నుంచి హైదారాబాద్ వెళ్తున్న శోభన్(36) తలకు గాయాలయ్యాయి. సంఘటన సమాచారం అందుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలెట్ రమేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన బాధితులను కారులోంచి బయటకు తీసి అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్స అందిస్తూ సిద్దిపేట జనరల్ అసుపత్రికి తరలించారు. బాధితుల పరిస్థితి విషమంగా ఉండడంతో హైదారాబాద్‌కు రెఫర్ చేయాలని వైద్యులు తెలిపినట్లు సమాచారం.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత



రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ సర్వే నెంబర్ 424.లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూలుస్తున్న దృశ్యం

చార్మినార్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : అక్రమ నిర్మాణాలపై రాజేంద్రనగర్ మండల రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. బుద్వేల్ గ్రామ సర్వే నెంబర్ 424.లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇటీవల కొందరు గదలు నిర్మించడం, కబ్జా చేయడం ప్రారంభించారు. ఈ విషయంను స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు స్పందించి సోమవారం ఉదయం జేసీబీ సహాయంతో 4గదులను, బేస్‌మెంట్లను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్కారు భూముల జోలికి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. కబ్జాదారులు ఎంతటి వారైనా ఉక్కుపాదం మోపుతామని, ప్రభుత్వ స్థలంలో ఒక్క ఈంచు భూమిని కూడా వదులుకునేది లేదన్నారు. ప్రభుత్వ స్థలాలు ప్రజలందరవని, భావి తరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని, దీన్ని కబ్జా చేస్తామంటూ క్రిమినల్ కేసులు పెట్టి, కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నా

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అదనపు భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26ప్రభాతవార్త : ప్రజారోగ్యమే లక్ష్యంగా తమవంతు కృషిచేస్తున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అదనపు కొత్త భవనం, మెరుగైన సౌకర్యాలను స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ లాంఛనంగాప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ..ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రహేజా గ్రూప్, సీఎస్ఆర్ నిధుల ద్వారా 42లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు భవనం ఆరోగ్య సంరక్షణ సౌకరాయలు,సేవలను మెరుగుపరచటంలో అసుపత్రి నిబద్ధతకు అభివృద్ధి కార్యక్రమాలే మైలురాయిగా నిలుస్తాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్,మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్,రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు సభ్యులు రాంబాబు, దివ్య,సబియా,గౌసియా,కుమారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటేషన్‌లను తక్షణమే రద్దు చేయాలి

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా



ముషీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చెప్పిన ప్రకారం డిప్యుటేషన్‌లను తక్షణమే రద్దు చేయాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిప్యుటేషన్ వల్ల అవినీతి అక్రమాలు ఎక్కువవుతున్నాయనే ఉద్దేశ్యంతో అన్ని డిపార్ట్‌మెంట్‌లలో డిప్యుటేషన్‌లను ప్రభుత్వం రద్దు చేసి, ఎవరైతే డిప్యుటేషన్ మీద ఉన్నారో వారంతా తమ సొంత డిపార్ట్‌మెంట్‌కు వెళ్లాలని ఆదేశించినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా ఇంకా జీహెచ్‌ఎంసీ లో అనేక మంది డిప్యుటేషన్‌పైనే కొనసాగుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి, ఈ వ్యవహారంపై విచారణ జరిపించి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, నాగు నగేష్, ఎస్.ప్రకాష్, జి.యాదగిరిరావు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక అధ్యక్షులు గుడిసె దేవానంద్




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దేవానంద్, విజయ్‌కుమార్, నాను తదితరులు

హైదరాబాద్,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: ఎస్సీ,ఎస్టీల కోసం కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక అధ్యక్షులు గుడిసె దేవానంద్ ఆరోపించారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు అవుతున్నా నేటికీ దళిత, గిరిజనుల రాతలు,మారక ఆర్థికంగా, రాజకీయంగా వెనకబాటుకు గురవుతున్నారన్నారు. అన్ని పార్టీలు ఎస్సీ, ఎస్టీలను ఓటుబ్యాంకుగానే వాడుకుంటున్నారు తప్పా వారి సంక్షేమానికి కృషి చేసిందేమీ లేదనాన్నారు. జాతీయ ఎస్సీ,కమిషన్, రాష్ట్రాల్లో విడదల చేసే ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు వేలాదిది కోట్లు పక్కదారి పడుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కండ్లు తెరిచి తమ ఆర్థిక మూలాలు పెరిగే విధంగా స్కిల్‌డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అలాంగ ఎలాంటి బ్యాంకు షూరిటీ లేకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈసందర్భంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ వాగ్మరే, ప్రధాన కార్యదర్శి ఎం.విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు జగదీశ్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తలారీ గోపాల్, ప్రధాన కార్యదర్శి ఇందర్‌కుమార్, ఉపాధ్యక్షులు బి.చంద్రశేఖర్, గ్రేటర్ అధ్యక్షులు నారాయణ నాయక్, మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెండు పథకాల అమలుకు శ్రీకారం

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు**

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈనెల 27న అరు గ్యారెంటీలలో మరో 2 పథకాలను అమలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో అయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు పథకాలను అమలు చేసిందన్నారు. గృహలక్ష్మీ పేరిట 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే నాలుగు పథకాలను అమలు చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ దశల వారీగా అమలు చేసి తీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కారు షెడ్డుకే పరిమితం అవుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు దాసరి రాజు, గజయాజుద్దీన్, రశాద, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధిగా రాజు



రాజును అభినందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** జాతీయ మానవ హక్కుల కమిటీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధిగా మండల పరిధిలోని రామంచ గ్రామానికి చెందిన పల్లె రాజు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య రాజుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ సంస్థ అవినీతతి, అక్రమాలపై పోరాటం చేస్తుందన్నారు. లీగల్ ప్రొసీజర్‌తో మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడానికి నిస్వార్థంగా పని చేస్తుందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు భద్రయ్యకు జిల్లా రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజును పలువురు సన్మానించి అభినందించారు.

## ఎరువుల దుకాణాలను డిఎఓ ఆకస్మిక తనిఖీ



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న డిఎఓ

**బెజ్జంకి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి కొరపాటి శివప్రసాద్ అకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల నిల్వలను, పురుగు మందులు, ఎరువుల అనుమతి పత్రాలను పరిశీలించారు. లైసెన్స్‌లో జత పరిచిన పలు ఉత్తత్తుల అమ్మకాలు నిలిపివేయాలని ఎరువుల యజమానులకు నోటీసులు జారీ చేశారు. అనంతరం ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న మోగి పురుగు, అగ్గి తెగులు నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బురద పొలాల్లో గంధక దుష్ప్రభావం వలన వరి పంట వేర్లు కుళ్లి పోతాయని ఈ సమస్య పరిష్కారానికి రైతులు పొలాన్ని అర పెట్టుకోవాలని సూచించారు. తనిఖీలో మండల వ్యవసాయ అధికారి సంతోష్, ఎఈఓ సాయి శంకర్, అత్మ అధికారి సాయిచరణ్ ఉన్నారు.

## గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి

**-ఆర్యవైశ్య మహాసభ నాయకుల డిమాండ్**



విలేకరులతో మాట్లాడుతున్న అర్యవైశ్య మహాసభ నాయకులు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బక్రిచెప్యాల గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని కొ ందరు దుండగులు ధ్వంసం చేయడం సరికాదని తెలంగాణ రాష్ట్ర అర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మాగాంధీ శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని గాంధీని అదర్శంగా తీసుకొని ఎన్నో దేశాలలో చాలా మంది నాయకులు వారి హక్కులన సాధించకున్నారని తెలిపారు. గాంధీని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఈ మధ్య కాలంలో మహాత్మాగాంధీ, అంబేద్కర్ లాంటి మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం జరుగుతుందని ఇది మంచి పద్దతి కాదన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం బాధకరమని మరో సారి ఇలాంటి పునఃరావృతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్యవైశ్య మహాసభ కోశాధికారి కొండ్ల మల్లికార్జున్, మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు రత్నాకర్, జిల్లా అర్యవైశ్య మహాసభ, వాసవీక్లబ్ నాయకులు దాస అంజయ్య, పుల్లూరి శివకుమార్, గంప కృష్ణమూర్తి, చింత రాజేంద్రప్రసాద్, అర్వపల్లి హరి, చకిలం రవి, తాజా మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

**అక్కన్నపేట, ఫిబ్రవరి26, ప్రభాతవార్త**

మండలంలోని చౌటపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు జూపల్లి రాంచందర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వార తాజా మాజీ సర్పంచ్ గద్దల రమేష్ స్టీల్ ప్లేట్లతో పాటు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ నిర్వహకులు గ్రామంలోని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందించడం సంతోషకరమైన విషయమన్నారు. వారి సేవలు ఎప్పటికి ఇలాగె కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు సందీప్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తనకు గూడు కల్పించండి

**-శిథిలమైన ఇంటిలో నివాసమొద్దని మున్సిపల్ హెచ్చరికలు**

**-హుస్నాబాద్ పట్టణ ఇంటి పరిస్థితిపై అసెంబ్లీ దృష్టికి తెచ్చిన మంత్రి పొన్నం**

**-స్థలంలో విభజనపట్టా కోసం తిరిగినా ఇస్తలేని దైన్యస్థితి**

**-తనకు గూడు చూపించి గోడు తప్పించమంటూ మహిళ వేడుకోలు**



శిథిలమైన ఇంటి ఎదుట దిగాలుపడుతున్న మహిళ క్రాంతి

**హుస్నాబాద్ ఫిబ్రవరి26, ప్రభాతవార్త**

గూడు చెదిరి గుండుచెదిరి గుండెలవిసేలా రోదిస్తూ ఆశ్రయం లేక యువతి ఆందోళన చెందుతున్న యువతి దీనగాధ ఇది. హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవవార్డులోని నల్లరాళ్ళవీధికి చెందిన ఓ మహిళ ఆవేదన దృశ్యమిది. గతంలో ఈ స్థలంలోనే మట్టి గోడలతో స్లాబ్ వేసుకోగా అది ప్రస్తుతం కూలిపోయి శిథిలావస్థకు చేరుకుంది. దీంతో తమను అక్కడ నివాసముండవద్దని పట్టణ మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం హెచ్చరిస్తున్న నేపథ్యంలో అక్కడ జీవించలేక వేరే చోట నివాసముండలేక మనోవేదనకు గురవుతూ తల్లడిల్లుతున్న ఓ కుటుంబం కన్నీటి దీనగాధ విని చలించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక వివరాల్లోకి వెళితే గూడు చెదిరి.. గుండె చెదిరి గుండెలవిసేలా రోదిస్తున్న ఈ కన్నీటి బతుకుకు చెందిన పట్టణంలోని చెందిన బొమ్మదేని క్రాంతి భర్త కే.శే.ప్రభాకర్‌లు ఈ వార్డులో ఇంటిని 1994లో నిర్మించుకుని నివాసముండగా వారి కుటుంబీకులు ప్రభాకర్, రామస్వామి, రవిందర్ సోదరులు నిర్మించుకున్నారు. అనంతర కాలంలో 2014లో సోదరులు వాటాలు పంచుకుని విడిపోవడం జరిగింది. ఇదిలా ఉండగా క్రాంతి భర్త సోదరులు తమ వాటాకు సంబంధించిన నిర్మాణ డబ్బులు చెల్లించకుండా సతాయిస్తున్నారని క్రాంతి ఇక్కట్లకు గురవుతున్నానని వివరిస్తోంది. ఇదిలా ఉండగా తనకు చెందిన వాటాల విషయంలో ధరణి సర్వే చేసిన అనంతరం రెవెన్యూ మేళా నిర్వహించగా ప్రభుత్వం తనకు విభజన పట్టాను ఇవ్వాలని వేడుకున్నా2021లో దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు ఎలాంటి ఫలితం లేకపోవడంతో తాను ప్రజావాణిలోనూ ఫిర్యాదు సమర్పించినట్లు చెపుతోంది. ఇదిలా ఉండగా తాను ఇక్కడ కూలిన ఇంట్లో ఉండకుండా ప్రభుత్వ పక్షాన వేరే ఆధారం చూపకుండా తనను ఇక్కట్లకు గురి చేస్తున్న వైనంపై తీవ్రమండిపాటును ప్రదర్శిస్తూ వారి తీరును ఎండగడుతోంది. తన. ఈ కూలిన బతుకు చిత్రంపై కూడా ప్రస్తుత హుస్నాబాద్ శాసనసభ్యులు ఇపుడు కేబినెట్ హోదాలో ఉన్న రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ శాసనసభ దృష్టికి తెచ్చి తన తరపున గోడును విన్పించారని చెబుతూ తన గోడును తీర్చడానికి ప్రభుత్వ పక్షాన తనకు గూడును కల్పించి జీవనాన్ని సరిదిద్దేలా మంత్రి ప్రభాకర్ అండగా నిలవాలని కోరుకుంటున్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**నంగునూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పోలియో నివారణ కోసం మార్చి 3 నుంచి చేపడుతున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మలేరియా ప్రోగ్రామ్ అఫీసర్ డాక్టర్ ప్రవీణ్ నాయక్ అన్నారు. సోమవారం నంగునూర్‌లో పల్స్‌పోలియోపై ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ సమావేశంలో అయన మాట్లాడారు. మండలంలో 5 యేండ్లలోపు 3256 మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొని 5 యేండ్ల పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించేందుకు నాలుగు రూట్లుగా విభజించి 31 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని నివాస ప్రాంతాల్లోని పిల్లలకు పోలియో చుక్కలు అందేలా 150 సిబ్బందిని, వాలంటీర్లను నియమించినట్లు తెలిపారు. ఇద్దరు వైద్యాధికారులు, 4 సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి ఒక్కరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండలంలోని రాజగోపాల్‌పేట ప్రాథమిక అరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, అశ కార్యకర్తలకు పల్స్ పోలియో పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వేణుగోపాల్, ఎంఈవో దేశిరెడ్డి, తహశీల్దార్, వైద్యాధికారులు అంజిరెడ్డి, శివకేశవరెడ్డి, స్వామి పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో ఫిర్యాదులు



కలెక్టరెట్ ప్రజావాణిలో దరఖాస్తు ఇస్తున్న బిక్షపతి

**కొండపాక, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

జుగాగ్రామం మద్యలో ఉన్న రైస్ మిల్లు వల్ల అనేక రోగాలు వస్తున్నాయని దానిపై చర్యలు తీసుకోవాలని బందారం గ్రామస్తులు సోమవారం కలెక్టరెట్‌లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బందారం గ్రామం మద్యలో ఉన్న రైస్ మిల్లు నుండి వచ్చే ఉనుక, తౌడు లాంటి పదార్థలతో ప్రజలు వివిధ రకాలైన వ్యాధుల బారిన పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. శ్వాసకోశ వ్యాధులు, అస్తమా, టిబి లాంటి ఎన్నో రకాల వ్యాదులు తీవ్రంగా ప్రబలి గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. లక్షల రూపాయలు వెచ్చించి ఇండ్లు నిర్మించుకుంటే రైస్ మిల్లు వల్ల కట్టుకున్న ఇండ్లను ఖాళీ చేయాల్సి వస్తుందని తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోని గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో మల్లారెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకట్, మల్లేశం, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ రూం కేటాయించాలి

కొండపాక గ్రామానికి చెందిన జంజీరపు బిక్షపతి తనకు డబుల్ బెడ్ రూం కేటాయించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనకు పొంత ఇల్లులేక గత 15 సంవత్సరాల నుండి అద్దె ఇంట్లో ఉంటున్నానని తనకు ఎలాంటి అస్తులు, డబ్బులు లేవని అవేదన వ్యక్తం చేశారు. నిరుపేదనైనా నాకు ఇల్లు కేటాయించాలని అధికారులకు, నాయకులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న పలితం లేకుండా పోయిందని వాపోయాడు. కొండపాకలో నిర్మించిన ఇండ్లను కొంత మందికి కేటాయించగా వారు ఉండకుండా కిరాయిలకు ఇస్తున్నారని తెలిపారు. కిరాయిలకు ఇస్తున్న (అనర్హులకు) కేటాయించిన ఇండ్లను రద్దు చేసి అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని కోరారు.

# హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా నరేంద్రమోడి : ఈటల రాజేందర్

**గజ్వేల్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** బిజెపి తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లలో సంపూర్ణంగా పోటీచేసి 10కి పైగా స్థానాలు గెలుస్తుందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని పిఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విజయ సంకల్ప యాత్రలో భాగంగా జహీరాబాద్, కరీంనగర్, చేవెళ్ల, మెదక్ పార్లమెంట్ స్థానాల్లో యాత్ర కొనసాగుతుందన్నారు. బిజెపి విజయ సంకల్ప యాత్ర చేస్తుంటే ప్రజలు పెద్దఎత్తున దరఖాస్తులు ఇస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మా భూములు ప్రాజెక్టుల కోసం, రోడ్ల కోసం గుంజుకున్నారని, ప్రైవేట్ వ్యక్తుల కోసం గుంజుకున్న భూములు వెనక్కి ఇవ్వాలని ఆందోళన కొనసాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి భూములు వారికే అప్పగించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో ఎన్నికల సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, అందులో భాగంగానే మల్లన్న సాగర్ భూనిర్వాసితులకు 18 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి ప్యాకేజీ అందిస్తామని చెప్పి భూములు కోల్పోయిన వారికి రూ.5 లక్షలు, ఇళ్ళ పట్టాలు, ఇల్లు కట్టిస్తామని అనేక హామీలు ఇచ్చారని, ఓట్లు డబ్బాలో పడేవరకు హామీలు ఇచ్చి వాటి ఊసెత్తడంలేదన్నారు. కెసిఆర్ ఓడిపోవచ్చు కానీ ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సమస్యను పట్టించుకోవాలన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే అనేక అక్రమాలు జరిగాయని, 2జి స్పెక్ట్రమ్ స్కాం, కోల్ మైన్ స్కాం, ఫర్టిలైజర్ స్కాం ఇలా ఎన్నో స్కాంలు జరిగాయని, మంత్రులు, ఐఎఎస్ అధికారులు అరెస్ట్ అయ్యి జైలులో ఉన్నారని గుర్తుచేశారు. మోడి హయాంలో ఎక్కడా ఒక్క స్కాం లేదని, మొదటిసారి 270 సీట్లతో గెలిస్తే రెండవసారి 303 సీట్లతో గెలిచి ప్రధానమంత్రి అయ్యారని, ముచ్చటగా మూడోసారి 400 సీట్లతో మరోసారి ప్రధాన మంత్రి కావడం ఖాయమన్నారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపిన ఏకైక నాయకుడు నరేంద్రమోడి అన్నారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, జాతీయ రహదారులు, విమానాశ్రయాల నిర్మాణం, ఎందులో అయినా బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగిందని, మళ్ళీ మోడి అధికారంలోకి రావాలని యాత్రను చేపట్టడం జరిగింది.



విలేకరులతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

### పార్టీ మారుతున్నానని వస్తున్న పుకార్లు అవాస్తవం

ఈటల రాజేందర్‌పై ప్రేమతో కొందరు సోషల్ మీడియా గ్రూపుల్లో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, నరేంద్రమోడి నాయకత్వంలోనే మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే నిలబడతానని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీలోనే ఉంటానని, పార్టీలు మారే ప్రసక్తిలేదని మరోసారి విలేకరుల ముందు కుండ బద్దలుకొట్టారు.

### బిఆర్ఎస్ ఖతం అయిన పార్టీ

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా ఖతం అయిన పార్టీ అని, బిఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడి ఏమీ లాభంలేదని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కెసిఆర్ అహంకారంతోనే ఓటమిచెందారని, కాంగ్రెస్‌పై ప్రేమతో ప్రజలు ఓటు వేయలేదని, కెసిఆర్ కుటుంబాన్ని అంతం చేయడంకోసమే కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధరం గురువారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బందారు మహేష్, దేవులపల్లి మనోహర్‌యాదవ్, ఎల్కంటి సురేష్, ఎల్లు రాంరెడ్డి, ఉప్పల మధుసూదన్, నాగుముదిరాజ్, సాయి, ఏగొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తిస్తాం

**-కలిసికట్టుగా పని చేద్దాం అభివృద్ధి సాదిద్దాం**

**-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను, నాయకులను గుర్తిస్తామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని రాధే శ్యాం కళ్యాణ మండపంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అందరం కలికట్టుగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. పార్టీలో ఎవరూ గ్రూపు రాజకీయాలు పెట్టుకోవద్దని, పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరు కష్టపడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా, మండల వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులతో కలిసి మాట్లాడి జిల్లాకు అవసరమయ్యే నిధులను సమీకరించి అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలకు ఎ సమస్య ఉన్న నన్ను సంప్రదించాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మైనంపల్లి స్వచ్చంద సంస్థ ద్వారా చేసే సేవలు నిర్విరామంగా కొనసాగుతాయన్నారు. అలాగే చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సాన సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పడాల సిద్దిరాములు, ప్రధాన కార్యదర్శిగా మనోజ్‌లను ఆయన నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పందరి గౌడ్, పల్లె రామచంద్ర గౌడ్, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, పట్టణ తాజా మాజీ సర్పంచి రాజిరెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ ఆవుల గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు శ్రీమన్‌రెడ్డి, రామ కిష్టయ్య, నాయకులు మైనంపల్లి రంగారావు, జనార్ధన్, మనోజ్, రాజశేఖర్‌రెడ్డి, పడాల సిద్దిరాములు, యాదవరావు, మల్లేష్, సాన సత్యనారాయణ, మోహన్ నాయక్, సురేందర్ నాయక్, కోడూరి రమేష్ గౌడ్, జివన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

## సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

**అక్కన్నపేట, ఫిబ్రవరి26, ప్రభాతవార్త**

అక్కన్నపేట మండలంలోని జనగామ, అంతకపేట గ్రామాలలో సోమవారం రోజున సిసిరోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అక్కన్నపేట మండల అభివృద్ధి కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ రూ 1కోటి మంజూరు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రికి అక్కన్నపేట మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ స్నేహ, సింగిల్‌విండో వైస్ చైర్మెన్ అయిలయ్య, ఎంపిటిసి కంది రజితశ్రీనివాస్, నాయకులు కాశబోయిన రవి, వల్లపు పర్శరాములు, శ్రీమూర్తి, పులకాశి రమేష్, కుక్కల సంపత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ ఎస్సీ హాస్టల్ భవనాన్ని వారికే అప్పగించాలి



,కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ధరఖాస్తును అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**చేర్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

ఇంటిగ్రేటెడ్ ఎస్సీ హాస్టల్ భవనాన్ని వేరే మండలాల విద్యార్థులకు అప్పగిస్తే ఆందోళన చేస్తామని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను ఇక్కడి ఎస్సీ విద్యార్థులకే అప్పగించాలని వేరే మండలాల విద్యార్థులకు ఇవ్వోద్దని సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. అలాగే పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌గా అప్గ్రేడ్‌గా చేయాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారు తదూరి భరత్, సమీర్, మధు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష డైరీ ఆవిష్కరించిన మంత్రి



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర సమగ్ర శిక్ష సిఆర్‌పిల డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఆర్‌పిలు మాట్లాడుతూ ఎన్నికల ముందు వారికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరగా మంత్రి త్వరలోనే వారి సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాలకిషన్, కార్యదర్శి యాదగిరి, దయానంద్, మహేష్, సాజిద్, స్వామి, లక్ష్మణ్, రాజశేఖర్, సంజయ్, శ్రీనివాస్, ఇందిరా, అనురాధ, రమాదేవి, స్వప్న, భవాని, ఉష, జ్యోతి, కవితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌లో విద్యుత్ షాక్...ఇద్దరికి తీవ్ర గాయాలు



గాయపడిన కుమార్, మహేందర్‌లు... ప్రమాదం జరిగిన పెట్రోల్ బంక్

**కొల్చారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో విద్యుత్ ప్రమాదం సంభవించడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరల్లోకి వెళితే... హిందూస్తాన్ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘణపూర్ గ్రామానికి చెందిన కుమార్, అంసాన్‌పల్లి గ్రామానికి చెందిన మహేందర్‌లు పనిచేస్తున్నారు. పెట్రోల్ బంక్ పైన మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో హై జంక్షన్ వైర్లు తగలడం వల్ల షాక్ కోట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. దీంతో ఇరువురికి కాళ్లు చేతులు పూర్తిగా కాలిపోయాయి. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. కాగా పెట్రోల్ బంక్ యజమానుల నిర్లక్ష్యం మూలంగానే అటు వాహనాదారులు, ఇటు పనిచేసే సిబ్బందికి ప్రమాదాలు వాటిల్లుతూనే ఉన్నాయని, అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొల్చారం ఎస్ఐ మహ్మద్ గౌస్ సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ షాక్ వల్ల గాయాలకు గురైన ఇద్దరు వ్యక్తులను 108 అంబులెన్స్‌లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## అక్రమనకు గురైన కుంటపై తహసీల్దారుకు వినతి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో గల కుంట అక్రమనకు గురవుతుందని గ్రామస్తులు తహసీల్దారు జగదీశ్వర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో గల రామోజికుంట సర్వే నెంబర్ 66లో ఉంది. ఈ కుంట ఆయకట్టులో పది మంది రైతులు 30ఎకరాల భూమి సాగు చేస్తు జీవనం సాగిస్తున్నారు. ఈ కుంటను సింతకింది కిష్టయ్య ఆక్రమిస్తున్నాడని వారు పెర్కోన్నారు. కుంటను అక్రమించకుండ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరారు.

## ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలానికి చెందిన కారటే విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని రావిర్యాల, ఫీర్జాపూర్, కాస్లాబాద్‌కు చెందిన 21మంది విద్యార్థులు కొందుర్గు మండలంలో నిర్వహించిన కరాటే పోటిల్లో పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు.

## రెండు రోజుల పాటు ట్రైనింగ్ కార్యక్రమం

**శామిర్‌పేట ఫిబ్రవరి26, ప్రభాతవార్త :** బిఎండబ్ల్యు మోటారాడ్ అందరూ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ జిఎస్ ఎక్స్‌పీరియన్స్ లెవల్-1ను నగరంలో ప్రారంభించింది. రెండు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ జిఎస్ అనుభవనం తన సహజ భూబాగానికి సరిగ్గా సరిపోయే ఐకానికి జిఎస్ సిరిస్ అసాదారణ పరాక్రమాన్ని కనుగొనెందుకు రైడర్లకు అసమానమైన అవకాశాన్ని అందిస్తుంది.



జల్లికుంట ఆవరణలో నిర్మించిన ప్రహరీగోడ

# ఆక్రమణలో 'జల్లికుంట'

### నిద్రావస్థలో ఇరిగేషన్ అధికారులు

**హత్నూర, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** చట్టాలు కొందరికి చుట్టాలవుతున్నాయి.. నిబంధనలు అమలుపరచాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఇరిగేషన్ చట్టాలు అభాసుపాలవుతున్నాయని హత్నూర మండలం చింతల్‌చెరువు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామం పరిధిలోని జల్లికుంటలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవటంతో కుంట ఉనికికే ప్రమాదం ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న రైతులపై ప్రతాపాన్ని చూపే అధికారులు బడాబాబులపట్ల స్పందించకపోవటం అనుమానాలు కలిగిస్తుందన్నారు. కుంటలో నీరు నిలవకుండా ప్రహరీ నిర్మించారని ఆరోపించారు. జల్లికుంటలో అనుమతిలేని నిర్మాణాలతోపాటు రోడ్డును ఏర్పాటు చేశారని బహిరంగంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నా, అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా చేపట్టిన పనులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై తహశీల్దార్ పర్వీన్‌షేక్ మాట్లాడుతూ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సంయుక్త విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలను రక్షించాలి

### జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు



ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా రక్షించాలని జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేట తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గతంలో లబ్దిదారులకు పట్టాలను అందించినప్పటికీ వాటిని వినియోగిస్తున్నారా లేదా పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ భూమిలో ప్రజల సౌకర్యార్థం వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు ఎన్ని ఎకరాల్లో ఉందో వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. అనంతరం సూరారం శివారులోని ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, తహసీల్దార్ మన్నన్ తదితరులు ఉన్నారు.

## నేడు సేవాలాల్ జయంతి వేడుకలు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** నేడు(మంగళవారం) సేవాలాల్ జయంతి ఉత్సవవేడుకలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యుడు మోహన్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ మండల సేవాలాల్ జయంతి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవ వేడుకలకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, గిరిజన నాయకులు, తండావాసులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అశోక్‌నాయక్, శ్రీనివాస్ నాయక్, రమేష్‌నాయక్, నర్సింలునాయక్, గణేష్, మహిపాల్, రవిచంద్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మందు పిచికారి చేస్తే ఎండిన వరి పైరు



వరి పైరును పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** వరి పైరుకు మొగి పురుగు వ్యాధి సోకితే నివారణగా మందు పిచికారి చేస్తే పచ్చని పైరు ఎండిపోయింది. చిన్నశంకరంపేట మండలం సూరారం శివారులో రైతు శ్రీశైలం వ్యవసాయ పొలంలో వరి వేయగా, వరికి మొగి పురుగు వ్యాధి సోకడంతో చిన్నశంకరంపేటలోని శ్రీసాయి బాలాజీ దుకాణంలో పురుగుల నివారణ మందు తీసుకుని పిచికారి చేస్తే కొన్ని గంటల్లోనే వరి వాడిపోయింది. వెంటనే మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్‌కు ఫిర్యాదుచేయగా ఆయన వచ్చి పొలాన్ని పరిశీలించారు. రెండు రోజుల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు వచ్చి, వరి పంటను పరిశీలించి, వారు ఇచ్చిన నివేదిక అనంతరం దుకాణ యజమానిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేడు రేణుక ఎల్లమ్మ బోనాలు

**పాపన్నపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మకు నేడు(మంగళవారం) బోనాలు సమర్పించనున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. ప్రతి సంవత్సరంలాగానే ఈసారి అమ్మవారికి బోనాల పండగ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని రంగురంగు విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. బోనాలను పురస్కరించుకుని అత్తరింటికి వెళ్లిన ఆడపడుచులు తమ పిల్లాపాపలతో గ్రామానికి చేరుకుటుండంతో గ్రామం సందడిగా మారింది.

## కేతకి ఆలయంలో ఎంపి దంపతుల పూజలు

**ఝరాసంగం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఎంపి బిబిపాటిల్ భార్యతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపి దంపతులను అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో ఎంపి దంపతులు పుణ్యస్నానాలు ఆచరించి జంగములు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎంపి దంపతులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



కేతకి ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపి దంపతులు

# హన్మంతాపూర్ గ్రామాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

**నర్సాపూర్, ఫిబ్రవరి 26.ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డు హన్మంతాపూర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం హన్మంతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని, స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్‌లను ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అధ్యక్షతనలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ హన్మంతాపూర్ గ్రామంలోని ప్రజలకు ఉచితంగా మంచి నీటిని అందించేందుకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అంతేగాక గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు గాను తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ మహిళలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

గ్రామంలో ఇళ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని, మహిళలకు వడ్డీలేని రుణాలను ఇవ్వాలని, మెప్మాసిబ్బందికి వేతనాలు ఇవ్వాలన్న తదితర సమస్యలను ఎమ్మెల్యే సునీతారెడ్డికి వివరించడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, కమిషనర్ జైత్‌రామ్‌నాయక్, మున్సిఫల్ వైస్ చైర్మన్ ఎండి నయీమొద్దీన్, కౌన్సిలర్‌లు పంబళ్ల రాంచందర్, చెలిమేటి లక్ష్మీనాగేశ్,సరితా ఆంజనేయులుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, తొంట వెంకటేశ్,ఒంటెద్దు బాల్‌రెడ్డి,పంబళ్ళ బిక్షపతి, దావూద్,సాగర్, ఆరట్ల విజయకుమార్, మల్లేషం, బాలకృష్ణ, నాగభూషణం, నల్లకృష్ణ.పిఆర్ ఏఈ స్వామిదాస్, మున్సిఫల్ మేనేజర్ మదుసూధన్, మెప్మా ప్రాజెక్ట్ డైరక్టర్ ఇందిరా,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

**కంది, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు సోమవారం ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా కీర్తన, కలెక్టర్‌గా హరిరాం, డిఈఓగా సాయి చరణ్‌రెడ్డి, డిప్యూటీ డిఈఓగా శృతి, ఎంఈఓగా ధనుష్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు విధులు నిర్వహించి తమతో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సిహెచ్ వెంకట రాజయ్య ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జగన్ మోహన్‌రెడ్డి, స్వప్న, లక్ష్మయ్య, సోమశేఖర్, రాజు, సంజీవులు, మీనాక్షి, నిర్మల, నర్సింలు, ధన్‌రాజ్, రాములు, శోభ పాల్గొన్నారు.

## ఏడుపాలయ హుండీ ఆదాయం రూ. 48 లక్షలు



ఏడుపాయల హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఏడుపాలయ వనదుర్గా భవాని మాత ఆలయ హుండీని సోమవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శివరాజ్, ఇన్స్‌పెక్టర్ రంగారావుల సమక్షంలో ఆలయ ఆవరణలోని గోకుల్ షెడ్‌లో లెక్కించారు. కామారెడ్డికి చెందిన రాజరాజేశ్వర, సత్యసాయి సేవ సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది హుండీని లెక్కించారు. గడిచి 71 రోజుల హుండిని లెక్కించగా 49లక్షల 6వేల 854 రూపాయలు భక్తులు అమ్మవారికి కానుకల రూపంలో సమర్పించుకున్నారన్నారు. బంగారం, వెండి ఆభరణాలను తిరిగి హుండీలోనే వేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి పి మోహన్‌రెడ్డి, పాలక మండలి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు. ఎస్ఐ నరేష్, సిబ్బంది ఆధ్వర్యంలో హెండీని లెక్కించారు.

## కాలువ నిర్మాణం రద్దు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు




కొండ పోచమ్మ కాలువ నిర్మాణం రద్దు చేయాలని మెదక్ ప్రజావాణిలో దరఖాస్తు ఇస్తున్న భూనిర్వాసితులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కొండ పోచమ్మ నుండి సంగారెడ్డి వెళ్లే రిచ్ 11 కాలువ నిర్మాణం రద్దు చేయాలని కోరుతూ సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో పలువురు భూనిర్వాసితులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలువ హెచ్ఎండిఏ పరిధిలో, ట్రిబుల్ ఆర్ లోపలగల గ్రామాల నుండి వెళుతుందని, ఈ కాలువ నిర్మాణంతో మనోహరాబాద్, శివ్వంపేట, నర్సాపూర్ తదితర మండలాలోని సుమారు 20 గ్రామాల ప్రజలు రైతులు విలువైన పంట భూములను కోల్పోతున్నారని పేర్కొన్నారు. దీంతో హెచ్‌డిఏ, ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంతమంగా సుందరీకరణ అవుతందని ఈమేరకు భూనిర్వాసితులకు ఎంతగానో నష్టం కలుగుతందని తెలిపారు. సాగునీరు ఏమోగాని భూములు కోల్పోయి తీవ్రంగా నష్టం కలుగుతుందన్నారు. కాలువ నిర్మాణాన్ని రద్దుచేయాలని కోరుతూ భూనిర్వాసితులు ప్యాట మహేశ్‌గౌడ్, నర్సింహారెడ్డి,పెంటయ్య,శ్రీకాంత్‌రెడ్డి, శేఖగౌడ్, బండ పోచయ్యలతో పాటు తదితరులు మెదక్ లోని ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటా : వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన నీరుడి రాజు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందగా విషయం తెలుసుకున్న ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మృతుడికి పార్టీలో సభ్యత్వం ఉన్నందున రూ.2 లక్షల బీమాను త్వరలో అందిస్తామన్నారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్‌లు గడ్డం ప్రసాద్, భాస్కర్, ఎంపిటిసి ధనలక్ష్మీకృష్ణ, మాజీ ఎంపిటిసి గీతారాం రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, వార్డు సభ్యులు దేవిరాంచంద్రం, స్వరూప రాంచంద్రం, ఐలేనియాదవ్, పవన్‌సింగ్, పాండుసింగ్, జగన్నాథ్ సింగ్, రమేష్, కృష్ణ ఉన్నారు.

## నేను సావలేదు బతికే ఉన్నా

### -పెన్షన్ దరఖాస్తుదారుడు శంకర్ ఆవేదన



బతికే ఉన్నానని చెబుతున్న శంకర్

**పాపన్నపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** నేను సావలేదు, బతికే ఉన్నా... వృద్ధాప్య పెన్షన్‌కు వెళ్లిన వ్యక్తికి నీవు చనిపోయావంటూ అధికారులు దగ్గరికి రానివ్వడం లేదంటూ ఓ వృద్ధుడు కాళ్లు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సంఘటన పాపన్నపేటలో వెలుగుచూసింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... పాపన్నపేటకు చెందిన సంగరి శంకర్(62) పొట్ట కూటి కోసం హైదరాబాద్‌లో పైపుల కర్మాగారంలో నైట్ వాచ్‌మెన్‌గా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శంకర్‌కు వయసు మీద పడటంతో కర్మాగారం అధికారులు శంకర్‌కు పనులు నుంచి తొలగించారు. దీంతో శంకర్ సొంత గ్రామమైన పాపన్నపేటకు వచ్చి వృద్ధాప్య పెన్షన్‌కు 24 ఆగస్టు 2021న ధరఖాస్తు చేసుకున్నాడు. ఆగస్టు 2022న శంకర్‌కు ఎండికే ఎంఈ 10168 ఐడి నంబర్‌పై పెన్షన్ మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అయితే జారీ చేశారు కాని శంకర్‌కు పెన్షన్‌ను అందించడం లేదు. పెన్షన్ కోసం శంకర్ మండల పరిషత్ కార్యాలయానికి వెళితే వెరిఫికేషన్ పేరా 21 మార్చి 2023న శంకర్ మృతి చెందినట్లు ఆసరా పోర్టల్‌లో పెన్షనర్స్ స్టేటస్‌లో ధృవీకరించారు. తాను బతికే ఉన్నానని, అధికారులు నన్ను చంపేశారంటే బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మార్చి 2023 నుంచి శంకర్ కార్యాలయం చుట్టూ తిరిగుతున్నా ప్రయోజనం లేకపోయింది. తాను బతికే ఉన్నానని, వయసు మీద పడినందున బతుకుదెరువుకు అధికారులు పెన్షన్‌ను మంజూరు చేయాలని శంకర్ కోరుతున్నాడు. ఈ విషయమై ఎంపిడిఓ సుబ్రహ్మణ్యంను ఫోన్‌లో వివరణకై సంప్రదిస్తే అందుబాటులోకి రాలేదు.

## సువర్ణభూమి యాజమాన్యంపై కేసు : సిఐ సుధీర్‌కుమార్

**హత్నూర, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతల్‌చెరువు గ్రామపరిధిలోని తుర్కవాణి కుంటను అనుమతిలేకుండా తొలగించిన సువర్ణ భూమి ఇన్‌ఫ్రా యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు జిన్నారం సిఐ సుధీర్‌కుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా తుర్కవాణి కుంట తొలగించారని హత్నూర తహసీల్దారు పర్వీన్‌షేక్ ఫిర్యాదుమేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థులకు చేయూత

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞాపూర్‌కు చెందిన హనుమాన్ టెంట్‌హౌజ్ యజమాని మెతుకు నర్సింలు సోమవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యారులు వార్షిక పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు ప్రోత్సాహకంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్ తదితర స్టడీ మెటీరియల్‌ను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, నర్సింలు, ఆటో డ్రైవర్ శ్రీనివాస్, చంద్రం, అక్బర్‌తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ హయాంలో రైల్వే రంగం అభివృద్ధి

### -బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ హయాంలో దేశ వ్యాప్తంగా రైల్వే రంగం అభివృద్దిలో దూసుకుపోతోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం మంలం ఈదుల నాగులపల్లి రైల్వే స్టేషన్ వద్ద అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి పనులకు పర్చువల్ పద్ధతిలో బారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి, కౌన్సిలర్ వంషాబాద్ రాజులు మాట్లాడుతూ రైల్వే రంగంలో 41వేల కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ది పనులు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 554 రైల్వే స్టేషన్‌లు, 15 వందల రోడ్డు ఓవర్, అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బి రాములు గౌడ్, బీడీఎల్ సీఐ రవీందర్‌రెడ్డి, సెన్సార్ బోర్డ్ సభ్యులు మహేందర్, నోడల్ అధికారి రామాంజనేయ రావు, స్టేసన్ మేనేజర్ పి బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.



ఈదుల నాగులపల్లి రైల్వే స్టేషన్‌లో పర్చువల్ పద్దతిలో అమృత్ భారత్ స్టేషన్ పనుల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

# కార్మికుల వెన్నంటి వుండే సిఐటియుని గెలిపించండి

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** కార్మికుల కష్ట సుఖాల్లో వెన్నంటూ ఉండే సిఐటియూనే గెలిపించాలని సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లిఖార్జున్ పెన్నార్ కార్మికులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం జరిగిన పెన్నార్ పరిశ్రమ కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లిఖార్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇస్నాపూర్ ఎంపీటీసీ సభ్యులు గడ్డం శ్రీశైలంలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్నార్ పరిశ్రమలో బిఆర్‌టీయూ అధికార గుర్తింపుగా యూనియన్‌గా ఉండి ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని, వేతన ఒప్పందాన్ని మోసం చేసిందని, దగా చేసిందని వారు విమర్శించారు. పరిశ్రమలో కార్మికులకు వేధింపులతోపాటు మెమోలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. క్యాంటీన్ రేట్లు పెంచారని,




మాట్లాడుతున్న మల్లికార్జున్

కార్మికుల సమస్యలు ఉన్నా ఒక్కటి పరిష్కారానికి నోచుకోకపోవడం దారుణం అని అన్నారు. కార్మికుల సమస్యల మీద అవగాహన ఉన్న సంఘం సిఐటీయూ నేనని పెన్నార్ పరిశ్రమలో మంచి వేతన ఒప్పందం, కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియూనే గెలిపించాలని కార్మికులందని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు కే రాజయ్య, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, పెన్నార్ పరిశ్రమ నాయకులు శేషగిరి, త్రీమూర్తులు, రాజు, జయకుమార్, పాండు రంగారెడ్డి, ఐఎన్‌టీసీ నాయకులు రెహమాన్, శివపాల్‌లు ఉన్నారు.



మెదక్-చేగుంట రహదారిపై వాహన డ్రైవర్‌కు చలానా పత్రాన్ని ఇస్తున్న అసిస్టెంట్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు

## వాహనదారులు రోడ్డు పన్ను చెల్లించాలి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** ట్యాక్సీప్లేట్ వాహన యజమానులు క్రమం తప్పకుండా ఆర్టీఏ అధికారులకు రోడ్ ట్యాక్స్‌లను కట్టాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేట శివారులోని మెదక్-చేగుంట రహదారిపై వాహనాలను తనిఖీ చేసి, ట్యాక్సీ చెల్లించని వాహనాలకు నోటిసులను అందించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌లు ధరించాలని, 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తిసుకొని వాహనాలను నడపాలని, అలాగే రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ భూమి పూజ



వాసవీనగర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వాసవీ నగర్ కాలనీలో 23లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీలో రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో పడుతున్న కష్టాలను కార్పోరేటర్ దృష్టికి ఇటీవల కాలనీ వాసులు తీసుకురాగా కార్పొరేటర్ స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో పాటు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మురళి, మల్లికార్జున్, నర్సింలు, వరుణ్, అరుణ్, ఏఈ ప్రభు, సిఎం మల్లేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుడు లక్ష్మణ్‌యాదవ్‌కు ఘననివాళి



లక్ష్మణ్‌యాదవ్‌కు నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు

**జహీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలంగామ అమరవీరుడు లక్ష్మణ్‌యాదవ్‌కు సోమవారం బిఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం లక్ష్మన్‌యాదవ్ 14వ వర్థంతిని మండల పరిధిలోని హోతి(బి) గ్రామంలో ఆయన సమాది వద్ద, స్థూపం వద్ద నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం లక్ష్మణ్‌యాదవ్ నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన విషయాన్ని నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేత నామ రవికిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పేర్కొన్నట్లు ఉద్యమకారులకు 250 గజాల ప్లాటు, అమరవీరుల కుటుంబ సభ్యులకు ప్రతి నెల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అమరవీరుల కుటుంబాలకు రూ. 10 లక్షలు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్, ఇప్పపల్లి సహకారం సంఘం చైర్మన్ మచ్చేందర్, పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, సామాజిక వేత్త పెద్దగొల్ల నారాయణ, పర్వేజ్ పటేల్, రాజా రమేష్, యాదవ్, నరేష్‌రెడ్డి, మహమ్మద్ గౌడ్, శేఖర్, లక్ష్మణ్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకం పట్ల హర్షం

**పాపన్నపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకామీ చైర్మన్‌గా ప్రజా పక్షం ఎడిటర్, టీయూడబ్ల్యూజేయూ (ఐజేయూ) జాతీయ అధ్యక్షులు కె శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వం నియమించడం పట్ల రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పుర్ర సుమాన్, జిల్లా ఉపాధ్యక్షులు బి మోహన్‌రాజ్‌లతో కలిసి మిన్పూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల విలేఖరుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి శ్రీనివాస్‌రెడ్డి అని, అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకంతో మండల జర్నలిస్టుల సమస్యలు వెను వెంటనే పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యనరకమంలో ప్రెస్ క్లబ్ మాజీ గౌరవ అధ్యక్షులు కల్లేటి సంగమేశ్వర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నవాత్ బాలకిషన్, మాజీ జిల్లా కార్యదర్శి శిచరణ్ సింగ్, పి శ్రీనివాస్, కార్యదర్శి అంతు నర్సింలు, జర్నలిస్టులు బి నాగరాజ్, ఏ భాస్కర్, దుర్గా ప్రసాద్, జగదీష్, మల్లేశం, శ్యామ్ సుందర్ పంతులు, సత్యనారాయ, అంతు శ్రీనివాస్, బాల్‌రాజ్‌సాయి వికాస్ తదితరులు ఉన్నారు.



హర్షం వ్యక్తం చేస్తున్న రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటి సభ్యులు శ్రీనివాస్

## ఇసుక ట్రాక్టర్‌లు సీజ్- కేసు నమోదు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణ తెలిపారు. మండల పరిధి భాగీర్తిపల్లి శివారులోని వాగు నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకొని స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. విశ్వసనీయ సమాచారం మెరకు దాడులు చేసి పట్టుకున్నామని, ట్రాక్టర్ డ్రైవర్ సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



ఇసుక ట్రాక్టర్‌లను పోలీస్ స్టేషన్‌కు తరలించిన దృశ్యం